# విద్యార్థులు చదువుతోపాటు సేవా భావం పెంపొందించుకోవాలి

## సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 13

విద్యార్థులు విద్యార్థి దశలోనే చదువుతోపాటు సేవా భావం పెంపొందించుకోవాలి అని ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు.




ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు.

డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ ....

విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు.

దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా

ఫోకస్ న్యూస్ ప్రతినిధి : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్ 13



సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ఆరోజు ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వాహకులు,గౌతమ్ స్వామి, అయ్యప్ప స్వామి, ఆదివయ్య స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య స్వామి ,నరేష్ స్వామి,నగేష్ స్వామి,బసవలింగం స్వామి,తదితర అర్చకులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులపై అవగాహన సదస్సు




తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 13

ప్రకృతి విపత్తులపై అందరికీ అవగాహన అవసరమని మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు.

సోమవారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మేరా యువ భారత్, సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ విపత్తు కుదింపు దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ....

కాలానుగుణంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పటికీ వాటి తీవ్రతను తగ్గించడంలో భారత్ అనుకూల చర్యలు చేపడుతుందన్నారు.

విపత్తుల కారణంగా ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతుందని, అలాంటి సమయంలో అందరూ ఆపన్నులకు అండగా నిలవాలని కోరారు.

విపత్తుల ప్రభావాన్ని నివారించడానికి, వాటి నుంచి కోలుకునేలా చేపట్టే చర్యల్లో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని, నష్టపోయిన వారిని ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్ భూక్య శ్రీనివాస్, మచ్చ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.




## నాక్సాన్పల్లి గ్రామ ప్రజలు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సార్ కి వినతి పత్రం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్ 13

సదాశివపేట మండలం నాక్సాన్పల్లి గ్రామం సంబంధించిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అకాల వర్షాలు కురవడంతో నాక్సన్ పల్లికి సంబంధించినటువంటి నల్లవాగు పొంగి గ్రామా బీటీ రోడ్ పూర్తిగా తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి కావున ఈ విషయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ అయినటువంటి మన చంద్రశేఖర్ సార్ గారికి వెంటనే తాత్కాలిక మరమ్మత్తుల పనులు ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ యువ నాయకులు గణేష్ శివకుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ వెంటనే స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తుల కోసం 1,50,000 సాంక్షన్ చేయడం జరిగింది

## ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు వేయాలి

### ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 13



పోలియోరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి కోరారు. రామచంద్ర పురం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని%ఎ% ప్రారంభించారు. ఈ మేరకు పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..5 ఏండ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కల మందు వేయిస్తేనే ఆరోగ్యకర భారత్ సాకారం అవుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం ను అధికారులు బాధ్యత గా తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షు రాలు గోదావరి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వీధి బాలుర గృహంలో దారుణం

### చిన్నిపిల్లలపై పర్యవేక్షకుడి లైంగికదాడి

### పోలీసుల అదుపులో నేరస్తుడు

**హైదరాబాద్,అక్టోబర్13(నేటి ఫోకస్ న్యూస్):**
సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో ఆరుగురు బాలురపై పర్యవేక్షకుడు రెహమాన్ లైంగిక దాడి చేశాడు. బాధితుల్లోని ఓ బాలుడి తల్లి సైదాబాద్ పోలీసులను ఆశ్రయించగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దసరా పండగకి ఇంటికి వచ్చి తిరిగి జువెనైల్ హోంకు వెళ్లనని ఓ చిన్నారి తల్లి వద్ద భోరున విలపించాడు. ఆరా తీయడంతో.. విషయం తెలిసింది. జువెనైల్ హోంలో సంరక్షకుడే అభంశు భం తెలియని బాలురపై అసహజరీతిలో తరచూ లైంగికదాడికి పాల్పడ్డాడు. మొదట బాధితుడు ఒక్కడే అనుకున్నారు.. పోలీసులు కూపీ లాగితే మరో అయిదుగురిపైనా లైంగిక దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వైద్యుల పరీక్షల్లో బాలుడిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధరణ అయింది. మిగిలిన ఐదుగురు మైనర్లకు కూడా పోలీసులు వైద్య పరీక్షలు చేయించనున్నారు. ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## అకాల వర్షంతో 6వేల కోళ్లు మృతి

**యాదాద్రి,అక్టోబర్13(నేటి ఫోకస్ న్యూస్):**
యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. పెద్దకొండూరు గ్రామ పంచాయతీ నక్కల గూడెంలోని కోళ్లఫారంలోకి భారీగా వర్షపునీరు చేరింది. దీంతో సుమారు 6వేల కోళ్లు నీటమునిగి మృతిచెందినట్లు కోళ్లఫారం యజమాని తెలిపారు. మరోవైపు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి, పత్తి పంటలు నీటమునగడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు.

## పెద్ద అంబర్‌పేటలో దొంగల బీభత్సం

**హైదరాబాద్,అక్టోబర్13(నేటి ఫోకస్ న్యూస్):**
హయత్‌నగర్ పీఎస్ పరిధి పెద్ద అంబర్‌పేటలో దొంగలు బీభత్సం సృష్టించారు. సదాశివ గేటెడ్ కమ్యూనిటీలో రెండిళ్లలో చోరీ చేశారు. సెంట్రల్ లాక్ ఉన్న డోర్లు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. 5 కేజీల వెండి, 35 గ్రాముల బంగారం, రూ.60 వేల నగదు, విలువైన చీరలను అపహరించారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనపై హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో ఈ ప్రాంత వాసుల్లో భయం నెలకొంది.

## మద్యం అదుపునకు కసరత్తు

### ఎమ్మెల్యే నిబంధనలు విధింపు

**నల్లగొండ,అక్టోబర్13(నేటి ఫోకస్ న్యూస్):**
ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు జిల్లా నియోజకవర్గంలో సంచలనంగా మారింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరిట జారీ చేసిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు. మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు.ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

# విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి






### విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంలో నిర్లక్ష్యం

### ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం

**తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్ / ప్రతినిధి ఒరుగంటి సైదులు) అక్టోబర్ 13:**
విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంలో నిర్లక్ష్యం వైఖరి వహిస్తుంది. ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు పాఠశాల ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ముందుకు రావడం లేదని, ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కింద రూ.42 వేలచొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలు భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం లేదన్నారు.
రెక్కాడితే గాని డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిల చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్య సజావుగా సాగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి హెచ్.మహేందర్, కోశాధికారి శివార్ల నగేష్ బాబు, పెద్ద వంగర మండలం టీఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నరసింహుల పేట మాజీ జెడ్పీటీసి ధర్మారపు వేణు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు హెచ్ యాకయ్య, తదండ్రులు ఆంజనేయులు, వేర్పుల ఐలయ్య, అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అమీర్, ఆదెపు కిషోర్,రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ మత్తు పదార్థాలను నిషేధించాలి

### రైల్వే, బస్ స్టేషన్లు లో ప్రజలు సంచరించే ప్రదేశాలలో విస్తృత ప్రచారం

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు అక్టోబర్ 13**
యువత డ్రగ్స్ మత్తు పదార్థాలను నిషేధించాలి, రైల్వే, బస్ స్టేషన్లు లో ప్రజలు సంచరించే ప్రదేశాలలో విస్తృత ప్రచారం డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.
సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి, డి.ఎస్.పి, ఎక్సైజ్, అన్ని విద్యాసంస్థల హెచ్ ఓ డి లు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై జిల్లా కలెక్టర్



సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.
ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు, తదితర సంక్షేమ వసతి గృహాలలో ప్రార్థనా సమయాలలో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని,
జిల్లా లోని రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లు, చికెన్ సెంటర్లు, రెస్టారెంట్లు, పై ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని, సూచించారు.
మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో గుడుంబా తయారీ, రవాణా, వినియోగం పై నిఘా పెంచి, చర్యలు తీసుకోవాలని అన్నారు.
జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రజల ప్రచారం కల్పించాలని సూచించారు.
జిల్లాలో ఇప్పటివరకు గుడుంబా, డ్రగ్స్, ఎన్డిపిఎల్ తదితర పదార్థాలను రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి (1430) కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.
అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.
ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డీఈఓ దక్షిణామూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, జనరల్ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, ఆర్ సి ఓ లు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, , కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.